కరీంనగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, పుట్ట మధు, సుంకె రవిశంకర్, వొడితెల సతీశ్‌కుమార్, కోరుకంటి చందర్, ఉమ్మడి జిల్లా నేతలు జీవీ రామకృష్ణారావు, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, తోట ఆగయ్య, చల్మెడ లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ తదితరులు

కమీషన్ 170 కోట్లా!

మొదటిపేజీ తరువాయి...

చెప్పారు. 'మేము కూడా భూములు అమ్మినం.. మాకంటే ముందు కాంగ్రెస్, అంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వాలు కూడా భూములు అమ్మినయి. పన్నేతర ఆదాయం కావాలని, రాష్ట్రానికి పంచాలని ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన హెచ్ ఎండీఏ అమ్మింది.. టీజీఐఐసీ అమ్మింది.. మధ్యలో బ్రోకర్లను తెచ్చి రూ.170 కోట్ల కమీషన్ ఇచ్చి భూములు తాకట్టు పెట్టే పనులు మేం చేయలేదు' అని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలను ముందు పెట్టి భూములు అమ్మామని, బ్రోకర్లను మధ్యలో పెట్ట లేదని వివరించారు. రూ.10 వేల కోట్ల రుణానికి రూ.170 కోట్ల కమీషన్ ఎవరైనా ఇస్తారా? అని ప్రశ్నించారు. అంటే 1.7 శాతం కమీషన్ ఇచ్చారని చెప్పారు. 'భూమి మీదే అయితే దొంగ రాత్రి ఎందుకు చదును చేయాలని చూసిండ్రు? అడ్డదారిలో అమ్ముకోవాలని ఎందుకు చూస్తున్నరు? దాన్ని తాకట్టు పెట్టే ఖర్మ ఎందుకు వచ్చిందో చెప్పాలి' అని నిలదీశారు. శనివారం కరీంనగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భూమిని తాకట్టు పెట్టించి బీకన్ అనే సంస్థకు అకౌంట్ ఓపెన్ చేసింది ఐసీఐసీఐ బ్యాంకులో అని చెప్పారు. శ్రీధర్ బాబు అన్నట్టు తాము భూములు అమ్మింది ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రమేనని, మధ్యన బ్రోకర్లను పెట్ట లేదని, ఎవరికీ కమీషన్లు ఇవ్వలేదని స్పష్టంచేశారు. బీజేపీ ఎంపీ ఎవరనేది ముందు ముందు చెప్తానని, ప్యూచర్ సిటీలోనో ఎక్కడో ఒక దగ్గర ఆ ఎంపీకి సీఎం రేవంత్‌రెడ్డి నుంచి సహాయం అందుతుందని, అది పూర్తయిన తర్వాత తాను బయట పెడతానని తెలిపారు. సీఎం, బీజేపీ ఎంపీ పాత దందాలను ఆధారాలతో సహా బయట పెడతానని చెప్పారు. ఆర్బీఐ నిబంధన ప్రకారమే ఇదంతా చేస్తున్నామని కాంగ్రెస్ నేతలు సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారని, అందుకే తాము ఆర్బీఐ విచారణనే కోరుకుంటున్నామని స్పష్టంచేశారు.

కాంగ్రెస్ చెప్పేది ఏది కరెక్టో?

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు తనఖా పెట్టి రూ.10 వేల కోట్లు తెచ్చామని, రైతు భరోసాకు ఇచ్చామని పీసీసీ చీఫ్ మహేశ్ గౌడే అంగీకరించారని, బీకన్ అనే ఓ ప్రైవేట్ సంస్థకు తనఖా పెట్టినట్టు ఒక డాక్యుమెంట్‌ను కూడా తాను బయట పెట్టానని కేటీఆర్ చెప్పారు. ఇవన్నీ అవాస్తవాలని కాంగ్రెస్ నాయకుల వద్ద ఏవైనా ఆధారాలుంటే బయట పెట్టాలని సవాల్ చేశారు. ఈ పని చేసినందుకు సుప్రీం కోర్టు కూడా జైల్లో పెడతామని హెచ్చరించిందని, ఇప్పటికైనా చేసిన తప్పులు ఒప్పుకోవాలని, హెచ్ సీయూ విద్యార్థుల పోరాటాన్ని గౌరవించి కాంగ్రెస్ నాయకులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హితవు పలికారు. కాదని ఆ భూములను అమ్మే ప్రయత్నం చేస్తే, ఎవరైనా ఇంచు భూమి కొనుగోలు చేసినా తాము ఊరుకోబోమని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మకాన్ని రద్దు చేస్తామని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఎకో పార్కును ఏర్పాటు చేస్తామని, గ్రీన్ జోన్‌గానే ఉంచుతాం తప్ప ఇంచు భూమిని కూడా పోకుండా చూస్తామని స్పష్టంచేశారు. ఈ భూముల్లో ఇంచు భూములు కొన్న బిల్డర్లు, రేవంత్‌రెడ్డి తొత్తులు ఎవరైనా ఉంటే ఆలోచించుకోవాలని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పాలనలో ఏది ఒరిజనలో.. ఏది ఫేకో ఎవరికీ తెలియడం లేదని, ఆయనే పెద్ద ఫేక్ అని ఎద్దేవా చేశారు. ఎందుకంటే అప్పుడే మోదీ ఫేక్ అంటాడని, అపుడే కాదంటాడని, రాష్ట్రానికి అప్పు పుట్టడం లేదంటాడని, అసెంబ్లీకి వచ్చి అప్పు చేసిన అంటాడని, బయట అది ప్రభుత్వ భూమి కాదంటాడని, లోపల ఇంకోటి చెప్తాడని, బయట అక్కడ జింకలు లేవంటాడని, లోపల అక్కడ గుంట నక్కలు ఉన్నాయంటాడని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌లో ఒక అపరిచితుడు ఉంటాడని, రాము కరెక్టో, రెమో కరెక్టో ఎవరికీ తెలియదని దెప్పిపొడిచారు. రేవంత్‌రెడ్డి చెప్తున్నది కరెక్టో, తాను చెప్తున్నది కరెక్టో పరిశోధనాత్మక జర్నలిజం ద్వారా ప్రజలకు తెలుపాలని జర్నలిస్టులను కోరారు.

ప్రభుత్వంపై రెండు వైపులా పోరాటాలు..

ఇటు ప్రజా పోరాటాలను కొనసాగిస్తూనే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో 400 ఎకరాల అటవీ భూమిని కుదవపెట్టి డబ్బులు తెచ్చామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ చెప్తుంటే అలాంటిదేమీ లేదని ఓ మంత్రి ప్రకటనలు ఇస్తున్నారని చెప్పారు. కంచ గచ్చిబౌలిలోని సెంట్రల్ యూనివర్సిటీలో దేశంలోనే అతి పెద్ద ఫ్రాడ్ జరిగిందని విమర్శించారు. ఉన్న సంపదకంటే ఎక్కువ మొత్తాన్ని చూపించి బ్యాంకులను, ఫైనాన్స్ సంస్థలను మోసం చేయడం ఫ్రాడ్ కాదా? అని ప్రశ్నించారు. ఈ భూములను కుదువ పెడుతున్నామని కాంగ్రెస్ నాయకులే అసెంబ్లీలో చెప్పారని, పీసీసీ అధ్యక్షుడు కూడా ఇదే విషయాన్ని చెప్పారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అవినీతిని ఎప్పటికపుడు బయటకులాగి ప్రజల ముందు పెడతామని స్పష్టంచేశారు.

> కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా చేసిన తప్పులు ఒప్పుకోవాలె. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటాన్ని గౌరవించి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలె. కాదని ఆ భూములను అమ్మే ప్రయత్నం చేసినా.. ఎవరైనా ఇంచు భూమిని కొనుగోలు చేసినా మేము ఊరుకోబోం. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కొనుగోళ్లను రద్దు చేస్తం. అంతర్జాతీయ ప్రమాణాలతో ఎకో పార్కు ఏర్పాటు చేసి గ్రీన్ జోన్‌గానే ఉంచుతం. ఇక్కడ భూములను కొన్న బిల్డర్లు, రేవంత్‌రెడ్డి తొత్తులు ఎవరైనా ఉంటే ఆలోచించుకోవాలె.
>
> -కేటీఆర్

నీఎం ఏం చేస్తున్నారో శ్రీధర్‌బాబుకు తెలుసా?

రాష్ట్రంలో ఏం జరుగుతున్నదో మంత్రి శ్రీధర్ బాబుకు తెలుస్తున్నదా అని, మూసీ నది ప్రక్షాళన పనుల్లో రూ.1.50 లక్షల కోట్ల కుంభకోణం జరుగుతున్నదని శ్రీధర్‌బాబుకు తెలుసా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలకు, రైతు భరోసాకు, రుణమాఫీకి నిధులు లేవని చెప్తున్న ప్రభుత్వానికి మూసీ పునరుద్ధరణకు మాత్రం రూ.1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. హైదరాబాద్ పరిధిలో మూసీని వంద శాతం పునరుద్ధరించింది తామేనని, కొత్తగా ఈ ప్రభుత్వం చేసేదేమీ లేదని చెప్పారు. గోదావరి నీళ్లు తెచ్చి గండిపేటలో పోయించేందుకు కావాల్సింది రూ.1,100 కోట్లు మాత్రమేనని, దానికి రూ.1.50 లక్షల కోట్లు కావాలంటూ సీఎం కుంభకోణం చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు. ఈ డబ్బునంతా ఢిల్లీకి మూటలు కట్టి పంపుతానంటే చూస్తూ ఊరుకోవాలా? అని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏ రకమైన అవినీతికి పాల్పడుతున్నా దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నది తామేనని, బీజేపీ ఎక్కుడున్నదని ప్రశ్నించారు. అమృత్ స్కీంలో స్కాం జరిగిందని తాము చెప్తుంటే కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కేంద్రమంత్రికి ఆధారాలతో సహా అందిస్తే సీఎం రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ రక్షణ గోడలా నిలిచారని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ ఒకటి కాకపోతే వెంటనే ఇంకోటి చెప్తాడని, బయట అక్కడ జింకలు లేవంటాడని, లోపల అక్కడ గుంట నక్కలు ఉన్నాయంటాడని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌లో ఒక అపరిచితుడు ఉంటాడని, రాము కరెక్టో, రెమో కరెక్టో ఎవరికీ తెలియదని దెప్పిపొడిచారు. రేవంత్‌రెడ్డి చెప్తున్నది కరెక్టో, తాను చెప్తున్నది కరెక్టో పరిశోధనాత్మక జర్నలిజం ద్వారా ప్రజలకు తెలుపాలని జర్నలిస్టులను కోరారు.

సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నం

లక్షలాది మందితో శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో సభ నిర్వహించుకోబోతున్నామన్నామని, 1,250 ఎకరాల్లో సభ ఏర్పాట్లు చేస్తున్నామని, ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఆర్టీసీకి ఇప్పటికే రూ.10 కోట్లు చెల్లించామని, 3 వేల బస్సులు కావాలని అడిగితే సూత్ర ప్రాయంగా అంగీకరించారని, ఇంకా ప్రైవేట్ బస్సుల్లో కూడా జనం తరలి వచ్చేందుకు సిద్ధపడుతున్నారని వివరించారు. సభా ప్రాంగణం వద్ద 10 లక్షల చొప్పున వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, వైద్య శిబిరాలు, మూత్ర శాలలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వైద్యుల బృందాలు, ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలిగినా తక్షణమే స్వచ్ఛందంగా సేవలందించేందుకు 2 వేల మంది కార్యకర్తలను వలంటీర్లుగా నియమించామని తెలిపారు.

ఇదీ మా కమిట్‌మెంట్ అంటే..

కేబీఆర్ పార్క్ చుట్టూ రూ.1,050 కోట్లతో ఆరు ప్లై ఓవర్లకు టెండర్లు పూర్తి చేశామని, ప్రజలు చెట్లు కొట్టవద్దని కోరిన మేరకు కేసీఆర్ ఆదేశాలతో ఆ పనులను ఆపేశామని, ఇది తమ ప్రజాస్వామిక స్ఫూర్తి అని కేటీఆర్ గుర్తుచేశారు. 400 ఎకరాల్లో చెట్లు కొడుతున్నారని, జింకలు చనిపోతున్నాయని, జంతువులన్నీ మాయమవుతున్నాయని, భూములను అమ్మవద్దని వర్సిటీ విద్యార్థులు ఆందోళన మొదలు పెట్టారని, అక్కడ చదువుతున్నవారంతా 70-80 శాతం ఇతర రాష్ట్రాల వారని, వాళ్లకు ఉన్నసోయి మనకు లేకుంటే ఎలాగని ప్రశ్నించారు.

ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్నట్టుగానే 25 ఏండ్లు నిండుతున్న సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఎల్కతుర్తిలో రజతోత్సవ వేడుకలు నిర్వహించుకోబోతున్నామని వివరించారు. సభకు వచ్చేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రతి ఊరి నుంచి, కార్యకర్తల నుంచి విపరీతమైన ఒత్తిడి ఉన్నదని, దాదాపు 60 లక్షల సభ్యత్వం ఉన్న పార్టీ తమదని, ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే లక్షలాది మందితో సభ నిర్వహిస్తామనే విశ్వాసం తనకు కలుగుతున్నదని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ మరో 25 ఏండ్లు చెక్కు చెదరకుండా ఉండే విధంగా సుశిక్షితులైన కార్యకర్తలను, సైనికులను తయారు చేసుకుని ముందుకు పోతామని చెప్పారు.

ఏడాది పాటు సంబురాలు

బీఆర్ఎస్ రజతోత్సవ సంబురాలను ఏడాది పాటు నిర్వహిస్తున్నామని కేటీఆర్ చెప్పారు. ఉద్యమంలో పాల్గొన్న వారిని ఒక్కతాటిపైకి తేవడం, ఉద్యమ సమయంలో వివిధ సందర్భాల్లో జరిగిన కార్యకలాపాలను ప్రజలు గుర్తుచేసుకునేలా కొన్ని కార్యక్రమాలను తీసుకుంటున్నామని వివరించారు. మేలో పార్టీ సభ్యత్వ నమోదును తిరిగి ప్రారంభిస్తున్నామని, ఈ సారి డిజిటల్ సభ్యత్వ నమోదు చేయబోతున్నామని స్పష్టంచేశారు. ఆ తర్వాత దసరాలోగా గ్రామ, పట్టణ, వార్డు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఎన్నికలు నిర్వహించబోతున్నట్టు తెలిపారు. ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్ష పదవికి కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక నిర్వహించబోతున్నామని చెప్పారు. అన్ని జిల్లాలో ఉన్న పార్టీ కార్యాలయాల నుంచే ఇక ముందు కార్యకలాపాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి సుశిక్షితులైన 500 మందిని ఎంపిక చేసి పూర్తి స్థాయి శిక్షణ ఇస్తామని, పదకొండేళ్లుగా బీజేపీ చేస్తున్న అరాచకాలు, 16 నెలలుగా కాంగ్రెస్ చేస్తున్న దుర్మార్గ పాలనను ఎండగట్టేలా ఈ శిక్షణ ఉంటుందని చెప్పారు. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ సాధించిన విజయాలు, రాష్ట్రాన్ని సాధించిన అంశం, చేసిన పోరాటాలు, త్యాగాలపైనా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. పదేండ్లలో బీఆర్ఎస్ ఎలాంటి పాలన అందించింది, మన భాష, సంస్కృతిపై గతంలో ఎలాంటి దాడులు జరిగాయనే విషయం, తెలంగాణ సాంస్కృతిక సారథి ఏర్పాటు విషయాలపైనా శిక్షణ ఇస్తామని చెప్పారు. ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే సమర్థవంతంగా ఎదుర్కొంటామన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, పార్టీ జిల్లాల అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, తోట ఆగయ్య, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, సతీశ్‌కుమార్, దాసరి మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నయ్

ఎల్ఎండీ, మిడ్‌మానేరులో ఏడు టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయని, తంగళ్లపల్లి వంతెన మీదుగా చూస్తే మిడ్ మానేరు ఎడారిలా కనిపిస్తున్నదని కేటీఆర్ వాపోయారు. ఒకప్పుడు ఇదే ఏప్రిల్, మే నెలల్లో కేసీఆర్ ప్రభుత్వంలో చెరువులు మత్తళ్లు దుంకిన విషయాన్ని గుర్తుచేశారు. కేవలం కేసీఆర్‌పై కోపంతో గుడ్డి వ్యతిరేకతతో మేడిగడ్డ కొట్టుకుపోయిందని ఎన్నికల్లో చిల్లర ప్రచారం చేశారని మండిపడ్డారు. 'ఆయన దున్నపోతు ఈనింది అంటే ఈయన దుడ్డెను కట్టేయమన్నట్టు ఎన్‌డీఎస్ఏ అని ఢిల్లీ నుంచి నీళ్లల్ల దిగకుండా, కనీసం కిందికి వెళ్లి చూడకుండా ఏదో అయిపోయిందన్నట్టు 48 గంటల్లో కేంద్ర ప్రభుత్వం నివేదిక ఇచ్చింది.. మేడిగడ్డ మీద 48 గంటల్లోనే రిపోర్టు ఇచ్చిన కేంద్రంలోని బీజేపీ, సుంకిశాల రిటర్నింగ్ వాల్ కూలిపోతే ఎందుకు మాట్లాడడం లేదు? ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోయి 8 మంది చనిపోయినట్టు వార్తలు వస్తున్నా కేంద్ర ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్టుగా వ్యవహరిస్తున్నది' అని మండిపడ్డారు. 'ఎన్‌డీఎస్ఏ రాదు.. రాష్ట్రంలో జరుగుతున్న తప్పులపై మాట్లాడరు.. దీన్ని బట్టి కాంగ్రెస్, బీజేపీ కలిసి కేసీఆర్‌ను బద్నాం చేయాలని చూస్తున్నట్టు స్పష్టంగా అర్థమవుతున్నది. కానీ అది ఎప్పటికీ నెరవేరదు' అని స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 520 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, ఈ పరిస్థితి ఇంకా దుర్భరం కావద్దంటే ప్రభుత్వం దున్నపోతు నిద్ర నుంచి మేల్కోవాలని, ఎల్ఎండీ, మిడ్ మానేరు, అప్పర్ మానేరులను గోదావరి నీళ్లతో నింపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు మూడు నెలల్లో మేడిగడ్డ బరాజ్‌లో కుంగిన పిల్లర్‌కు మరమ్మతులు చేసి వెంటనే నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు.

హెచ్‌సీయూ విద్యార్థి నవీన్ విడుదల

- స్వాగతం పలుకుతూ విద్యార్థుల ర్యాలీ
- గుంట భూమిని కూడా స్వాధీనం చేసుకోనియ్యం
- భూములను కాపాడేందుకు మళ్లీ మళ్లీ జైలుకు వెళ్లేందుకు సిద్ధం
- రేవంత్ సర్కారుకు వ్యతిరేకంగా నినదించిన హెచ్‌సీయూ విద్యార్థులు
- సాంకేతిక సమస్యలతో మరో విద్యార్థి రోహిత్ విడుదల ఆలస్యం

జైలు నుంచి విడుదలైన ఎర్రం నవీన్‌కు స్వాగతం పలికి, అభివాదం చేస్తున్న హెచ్‌సీయూ విద్యార్థులు

హైదరాబాద్ సిటీ బ్యూరో, ఏప్రిల్ 12 (నమస్తే తెలంగాణ): హెచ్‌సీయూ పరిధిలోని 400 ఎకరాల భూమిలో కాంగ్రెస్ సర్కార్ విధ్వంసాన్ని ఆపాలని ఆందోళనలో పాల్గొని జైలుకెళ్లిన విద్యార్థి ఎర్రం నవీన్ విడుదలయ్యారు. శనివారం ఉదయం 7:50 గంటలకు సంగారెడ్డి జిల్లా కంది జైలు నుంచి హెచ్‌సీయూకు వచ్చారు. వర్సిటీ భూముల పరిరక్షణకు 12 రోజులు జైలు జీవితం గడిపిన నవీన్‌కు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. నార్త్ షాపింగ్ కాంప్లెక్స్ నుంచి మెయిన్ గేట్ దాకా ర్యాలీ కొనసాగింది. కాంగ్రెస్ సర్కారు, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించి, జీవవైవిధ్యం, పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తామని విద్యార్థులు స్పష్టంచేశారు. వర్సిటీ భవిష్యత్తుకు వెన్నెముక అయిన భూములను కాపాడేందుకు మళ్లీ మళ్లీ జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. భూములను కాపాడాల్సిన ప్రభుత్వం విధ్వంసం సృష్టిస్తున్నదని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతూ విద్యార్థులను వేధిస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌కు ఊపిరితిత్తులాంటి హెచ్‌సీయూ భూముల్లోని చెట్లను నరకొద్దని అడ్డుపడితే అక్రమ కేసులు పెడతారా? అంటూ నిలదీశారు. కాంగ్రెస్ సర్కార్ ఎన్ని కుట్రలు చేసినా ఒక్క గుంట భూమిని కూడా స్వాధీనం చేసుకోనియబోమని తేల్చి చెప్పారు. హెచ్‌సీయూ భూములను కాపాడుకునేందుకు విద్యార్థులంతా ఐక్యంగా పోరాడతామని స్పష్టంచేశారు.

రోహిత్ విడుదలకు మరింత సమయం!

ఆందోళనలో పాల్గొని జైలుకు వెళ్లిన విద్యార్థి రోహిత్ విడుదలకు మరో మూడు, నాలుగు రోజులు పట్టే అవకాశం ఉన్నట్టు విద్యార్థులు చెబుతున్నారు. బెయిల్ కోసం ముగ్గురు లాయర్లు వేర్వేరు పిటిషన్లు వేయడంతో మంజూరు చేయడంలో సాంకేతిక సమస్యలు వచ్చినట్టు వివరించారు. దీంతో బెయిల్ మంజూరుకు ఆలస్యమైందని విద్యార్థులు పేర్కొన్నారు. మరోవైపు రెండో శనివారం, ఆదివారంతో పాటు సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా సెలవు ఉండటంతో బెయిల్ మంగళవారం లేదా బుధవారం వచ్చే అవకాశాలున్నాయని వెల్లడించారు. దీంతో రోహిత్ విడుదలకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

> కేసులకు భయపడేది లేదు... పోరాటం ఆపేది లేదు!
>
> **హైదరాబాద్** సెంట్రల్ యూనివర్సిటీ పేరులోనే పోరాటతత్వం ఉంది. అది సామాజిక న్యాయం కోసమైనా... భూముల పరిరక్షణ కోసమైనా సరే. కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడేది లేదు.. వర్సిటీ భూముల పరిరక్షణకు పోరాటం ఆపేది లేదు. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజల నుంచి వచ్చిన మద్దతు అద్భుతం. జైలులో ఉన్నప్పటికీ యూనివర్సిటీ భూముల కోసం చేస్తున్న పోరాట సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా ద్వారా తెలుసుకున్నాను. కేసులకు, జైళ్లకు భయపడేది లేదు. భవిష్యత్తులోనూ యూనివర్సిటీ భూముల కోసం పోరాటం ఆగదు.
>
> - ఎర్రం నవీన్, హెచ్‌సీయూ విద్యార్థి

అది ముమ్మాటికీ ప్రభుత్వ భూమే

- ఇందులో ఎలాంటి వివాదాలు లేవు
- ఐఐసీ బాండ్లతో 10వేల కోట్ల రుణం
- రుణం ఇచ్చింది ఐసీసీఐ బ్యాంకు కాదు
- మధ్యవర్తిత్వ సంస్థకు ఫీజు చెల్లించాం
- సీఎంగా రేవంతే ఉంటరు... ఉండి తీరుతరు: మంత్రి శ్రీధర్‌బాబు
- అసలు ప్రశ్నలకు జవాబు దాటవేత

హైదరాబాద్, ఏప్రిల్ 12 (నమస్తే తెలంగాణ): కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలు ముమ్మాటికి ప్రభుత్వ భూమేనని, దీనిపై సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలున్నాయని, ఇందులో ఎలాంటి సందేహాలు, వివాదాలు లేవని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ అంశానికి సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై ఆయన వివరణ ఇచ్చారు. శ్రీధర్‌బాబు శనివారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ బాండ్ల ద్వారా రూ.10వేల కోట్లు రుణం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వానికి రుణం ఇచ్చింది ఐసీఐసీఐ కాదని చెప్పారు. మర్చంట్ బ్యాంక్(బ్రోకర్) ద్వారా టీజీఐఐసీ బాండ్లతో నిధులను సమీకరించినట్టు తెలిపారు. ఈ భూములకు సంబంధించిన బాండ్లను వేలం వేయడం ద్వారా రూ.8,476 కోట్లు ఖజానాకు చేరాయని, మిగిలిన మొత్తం త్వరలోనే వస్తుందని తెలిపారు. ఇందుకోసం కంపెనీలు, టీజీఐఐసీకి మధ్యవర్తిత్వం వహించినందుకుగాను బీకాన్ ట్రస్టీ అనే సంస్థకు ఫీజు చెల్లించినట్టు వెల్లడించారు.

సమాధానాల దాటవేత

కంచ గచ్చిబౌలి భూములపై ఏఐ ద్వారా సృష్టించిన గ్రాఫిక్స్ ఫొటోలతో అసత్య ప్రచారం చేశారని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. అది అటవీ భూమి కాదని, ప్రభుత్వ భూమి అని తెలిపారు. అయితే ఆ భూములపై వివరణ ఇచ్చేందుకు సుమారు గంటన్నరపాటు మీడియాతో మాట్లాడిన మంత్రి.. అసలు ప్రశ్నలకు సమాధానం దాటవేశారు. ఆ భూముల్లో ప్రభుత్వం నిర్ణయించిన ఎకరం భూమి విలువ రూ.75 కోట్లను రూ. 52 కోట్లకు ఎందుకు తగ్గించారనే ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పలేదు. ఈ భూముల ద్వారా సేకరించిన నిధుల్లో రైతుభరోసా కోసం రూ.5,463 కోట్లు, రుణమాఫీ కోసం రూ.2,146 కోట్లు, సన్నధాన్యం బోనస్ కోసం రూ.947 కోట్లు వెచ్చించినట్టు తెలిపారు. కానీ ఆ నిధులతో రైతుభరోసా పూర్తి చేస్తామని అనుకూల పత్రికలకు లీకులిచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ఆ నిధులను ఇతర పథకాలకు కూడా ఎందుకు ఖర్చు చేసిందనే అంశంపై స్పష్టత ఇవ్వలేదు. నమస్తే తెలంగాణ కూడా శుక్రవారం ప్రచురించిన కథనంలో కంచ గచ్చిబౌలి నిధులు రైతుభరోసాకు కాకుండా దారిమళ్లాయనే అంశాన్ని ఎత్తి చూపింది. శ్రీధర్‌బాబు సైతం ఇదే విషయాన్ని ధ్రువీకరించారు. నవంబర్ 30 నాటికే రుణమాఫీ పూర్తయిందని ప్రకటించిన ప్రభుత్వం డిసెంబర్ చివర్లో వచ్చిన కంచ గచ్చిబౌలి భూమి నిధులను రుణమాఫీకి ఏ విధంగా ఖర్చు చేసిందో చెప్పలేదు.

సీఎంగా రేవంత్‌రెడ్డే ఉంటరు

సీఎంగా రేవంత్‌రెడ్డే ఉంటరు.. ఉండి తీరుతరని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఎలాంటి అవినీతి లేకుండా, మంచి సంక్షేమ పాలన అందిస్తున్నారని కితాబిచ్చారు. కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే సీఎంను మార్చబోతున్నదని, శ్రీధర్‌బాబును సీఎం చేయనున్నారని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ప్రశ్నించగా మంత్రి పైవిధంగా స్పందించారు.

లోకం పోకడ

రావయ్యా రామయ్యా.. మా స్వర్గంలో ఇంకొంచెం పచ్చదనం పెంచుదువుగానీ!

400 ఎకరాలు ఎవరికి తాకట్టు పెట్టారు?

సర్కారుది ఓ మాట..ఐసీఐసీఐది మరోమాట

వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి

మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 12 (నమస్తేతెలంగాణ): 'కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను తాకట్టుపెట్టి రుణం పొందినట్టు.. అసెంబ్లీ సాక్షిగా మేం అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది? మరి ఇప్పుడు ఐసీఐసీఐ బ్యాంకు మాత్రం తాము తనఖా పెట్టుకోలేదని చెప్తున్నది. ఇందులో ఏది వాస్తవం? అసలు ఈ భూములను ఎవరికి తాకట్టుపెట్టారు? అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తాకట్టు పెట్టారా? అని శనివారం ఎక్స్ వేదికగా నిలదీశారు. ఇందులో దాగి ఉన్న చీకటి కోణం ఏంటి? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న కేపీ వివేకానంద, చిత్రంలో కిశోర్‌గౌడ్, మన్నె గోవర్ధన్‌రెడ్డి, తుంగ బాల